# GHOST STORY

1955వ సంవత్సరం... చలికాలం...

ఇంగ్లాండ్‌లో నూతనంగా వివాహమైన ఒక జంట కారులోహనీమూన్‌కివెళుతున్నారు.ఇద్దరిమనసుల్లో హనీమూన్‌గురించిన మధురోవాలుచెలరేగుతున్నాయి. డ్రైవింగ్ సీట్లోని యువకుడు, డోర్ సరి వేసే నెపంతో భార్య మీదుగా వంగి డోర్‌ను పరీక్షించాడు. కాని పని పూర్తయిన తరువాత అతడి చెయ్యి ఆమె ఒడిని దాటి ఇవతలకు రాలేదు. ట్రాన్స్‌పరెంట్ గౌను కింద తెల్లగా మెరుస్తున్న తొడలను అతడి వేలివేళ్ళు తమకంగా నొక్కాయి.

"అబ్బా!..." తియ్యగా బాధను అభినయించింది నవ వధువు.

ఒక చేత్తో స్టీరింగ్‌ను కంట్రోల్ చేస్తూ, ఆమె ఒడిలోని చేతిని నెమ్మదిగా పైకి జరపసాగాడు. అతడి చేష్టలు ఆమెలో పులకింతలు రేపుతున్నాయి.

సడన్‌గా...

వాతావరణంలో మార్పు కనిపించింది. కారుకుముందు కొంత దూరంలో పొగ మంచు బయలుదేరింది. హెడ్ లైట్లు వేసి కారును ముందుకు కొంతదూరం నడిపించాడు. కాని విజిబిలిటీ పూర్తిగా తగ్గిపోవటంతో కారును ఆపక తప్పలేదు. దాంతో వాళ్ళు ఆ రాత్రి రోడ్డు మీదనే గడపాలని నిశ్చయించుకున్నారు. యువకుడు కారు విండో గ్లాసెస్ ఎత్తేసి డోర్స్ లాక్ చేసాడు. తరువాత చిలిపి సంభాషణలతో డిన్నర్ పూర్తి చేశారు. కొద్ది సేపటికి యువకుడు చిన్నగా కారు వెనుకభాగంలోకి దారి తీశాడు. అక్కడి ఏర్పాట్లను చూడగానే పెండ్లి కూతురు సిగ్గుల మొగ్గే అయింది. అక్కడ అందంగా అమర్చబడిన ఫోమ్‌బెడ్ వారిద్దరినీ ఆహ్వానిస్తున్నది. బెడ్ మీద వారి నగ్న శృంగారాన్ని ప్రతి ఫలించటానికి అనువుగా అమర్చబడ్డ దర్పణం వారి రాకకు ఎదురు చూస్తున్నది. మరోకపక్క అమర్చ బడ్డ దర్పణం శృంగార భంగిమలు జరగబోయే కార్యక్రమాన్ని సూచిస్తున్నాయి. అతడు ఆమెను సమీపించి, భుజం మీద చెయ్యి వేసి మృదువుగా నొక్కాడు. ఆమె నరాలు ఒక్కసారి జివ్వుమన్నాయి. ఆ ఉద్రేకానికి ఎద పొంగులు వారటంతో ఓపలేని గౌను బటన్స్ విడిపోయాయి. ఆగలేనట్లుగా అతడు గౌను పూర్తిగా తొలగించి ఆమెను నగ్నంగా చేసాడు. పాల రాతితో మలిచిన వీనస్‌లా ఉంది ఆమె దేహం. అదే విధంగా తన ఒంటిమీద డ్రస్‌ను కూడ ఊడదియ్యమని సూచించాడు. సిగ్గు పడుతూ, అతడు చెప్పినట్లే చేసిందిమగతనానికి ప్రతీకలా ఉన్న అతడి నగ్న దేహాన్ని చూసి ఆమె చూపులు వాలి పొయ్యాయి. రెట్టించిన ఆవేశంతో ఆమెనుగట్టిగాహత్తుకొని బెడ్ మీదకు వాలిపొయ్యాడు. వారిద్దరి మధ్య కాలం స్తంభించిపోయింది. కొద్ది గంటలు ప్రణయ సామ్రాజ్యంలో విహరించిన తరువాత ఇద్దరూనిద్రలోకి జారిపోయారు.

అర్ధరాత్రి సమయం... హఠాత్తుగా ఏదో చప్పుడయింది.

దాంతో ఆమెకు మెలకువ వచ్చింది. మొట్టమొదట, కారు గ్లాసు డోర్స్‌ను ఎవరో తడుతున్నట్లుగా భావించింది. తరువాత దారిన పోయే కుక్కేదో చలికి తట్టుకోలేక లోపలికి రావటానికి డోర్‌ను గీరుతున్నట్లుగా అనుకున్నది.

ఈ భావన కొద్ది క్షణాలు మాత్రమే...

'కెవ్'మంటూ ఆమె పెట్టిన కేక ఒక్కసారి గామార్మోగింది. ఆమె భర్త తల వైపున ఉన్న గ్లాస్ విండో వెనక రెండు భయంకరమైన చేతులు వేళ్ళ సాయంతో పాకుతున్నాయి. భార్య కేకకు యువకుడు అదిరిపడి లేచాడు. భయంతో అతడి భార్య కళ్ళు గట్టిగా మూసుకొని దైవ ప్రార్థన మొదలు పెట్టింది. ఆ హస్తాలు వెంటనే అదృశ్యమై పోయాయి.

1976వ సంవత్సరం మే నెల.

ఫ్లోరెన్స్ వార్ విక్ తన కారును రోడ్డు పక్కన ఆపింది. ఆమెకు 28 సం.ల వయసుంటుంది. రాత్రి ముంచుకొస్తుండటంతో చిక్కని చిరు చీకట్లు కమ్ముకుంటున్నాయి. కారు లోపల ఉన్న చిన్న లైటు సహాయంతో ఆమె ఆ ప్రాంతపు మాప్‌ను క్షుణ్ణంగా పరిశీలించసాగింది. అప్పుడప్పుడు ఎదురొస్తున్న కార్ల హెడ్‌లైట్లు ఆగి ఉన్న కారు లోపలి భాగాన్ని ప్రకాశవంతం చేస్తున్నాయి.

సడన్‌గా కారులో విపరీతమైన చలి మొదలైంది. అయితే మే నెలలో అంతటి చలికి ఆస్కారమే లేదు. దానికి తోడు కారు విండో గ్లాసెస్ వేసి

## సినిమాకి 15 కోట్లు





సినిమాకి 15 కోట్ల రూపాయలు పారితోషికం అంటే ప్రపంచంలో ఏ తారయినా, తారడయినా ఎగిరి గంతేస్తారు.

అయితే ప్రముఖ హాలీఉడ్ నటి మెరైల్ స్ట్రీప్ ఎగిరి గంతెయ్యక పోగా చిరునవ్వు కూడా చిందించడం లేదు. ప్రస్తుతం ఆమె పారితోషికం 15 కోట్లు (5 మిలియన్ల డాలర్లు) తన ప్రతిభకు, తన నటనకు ఈ పారితోషికం చాలదంటోంది. జాక్‌నికొల్సన్, సిల్విస్టర్ స్టాలిన్, టామ్ క్రుయిసీల వంటి నటులకు ఆమె కన్నా రెట్టింపు పారితోషికం లభిస్తోంది. వాళ్ళతో తాను సమానమైన నటనను ప్రదర్శించడం లేదా? అని ప్రశ్నిస్తోందీమె.

'పురుషాధిక్యత గల సమాజమిది. సినిమా పరిశ్రమలో కూడా హీరో డామినేషన్ ఎక్కువగా వుంది. జాక్ నికొల్సన్‌కి 11 మిలియన్ల డాలర్లు (దాదాపు 33 కోట్ల రూపాయలు) 'బాట్‌మన్' చిత్రానికిచ్చారు. నేను అంత పారితోషికం అడిగితే నా మొహాన నవ్విపోతారు గదా!' అంది మెరైల్‌స్ట్రీప్.

'డబ్బు అన్నది ముఖ్యం కాదు. అయితే సెక్స్ తేడాల వల్ల పారితోషికాల్లో తేడా వుండరాదని నా అభిప్రాయం' అంటోందామె.

# మహావాది హనుమంతరాయలు

ఉన్నాయి. తన నెవరో నిశింతంగా పరిశీలిస్తున్నట్లుగా భావించింది ఫ్లారెన్స్. విండ్ స్క్రీన్ గుండా బయటకు చూసింది. భయంతో ఆమెకు గుండె ఆగినట్లనిపించింది. రెండు పెద్ద చేతులు విండ్ స్క్రీన్ మీద అతికించినట్లుగా కనబడ్డాయి. ఆ చేతుల వేళ్ళు విండ్ స్క్రీన్‌ను బలంగా తడుతున్నాయి. ఆమె చూస్తుండగానే ఆ చేతులు వేళ్ళ సాయంతో విండ్ స్క్రీన్ మీద వేగంగా కదలటం మొదలు పెట్టాయి. ఆ దృశ్యం చూసి ఫ్లారెన్స్ గజగజ వణికిపోయింది. భయంతో ఆమె కళ్ళు పెద్దవయ్యాయి. అతి కష్టం మీద ధైర్యాన్ని కూడ గట్టుకొని వెర్రిగా కేకలు పెట్టడం మొదలు పెట్టింది. దాంతో ఆ చేతులు వెంటనే మాయమైపొయ్యాయి.

ఈ అనుభవం ఒక్క ఫ్లారెన్స్‌కు మాత్రమే జరగలేదు. పోస్ట్ బ్రిడ్జికి, డార్డ్‌మూర్‌కు మధ్య ఉన్న రోడ్డు మీద ఆగిన ప్రతివారికి ఈ సంఘటన అనుభవం కావలసిందే. స్థానిక అధికారులు ఆ ప్రదేశానికి దూరంగా పెట్రోలు, ఇతర మరమ్మత్తులు లభ్యమయ్యే ప్రదేశాలను సూచిస్తూ బోర్డులు పెట్టారు. మోటారిస్టులు తమ వద్ద తగినంత పెట్రోలు నిల్వ ఉంచుకొని ఎట్టి పరిస్థితిలోను ఆ ప్రదేశంలో ఆగకుండా ప్రయాణించాలన్నది అధికారుల ముఖ్యోద్దేశం. ఆ ప్రాంతపు మాప్స్‌లో అన్ని వివరాలు క్షుణ్ణంగా ఇవ్వబడ్డాయి. దాదాపు 60 సంవత్సరాల నుండి ఈ ఏర్పాట్లు అమలులో ఉన్నాయి.

ఫ్లారెన్స్ వెనుతిరిగి టోర్బేకు చేరుకుంది. కారు తిరిగి ఎలా స్టార్టు చేసిందో, 0 కి.మీ. తిరుగు ప్రయాణాన్ని ఎలా పూర్తి చేసిందో ఆమెకే తెలియదు. టోర్బేలో ఫ్లారెన్స్ కొంతమంది ఫ్రెండ్సుతో బస చేసింది. తనకు కలిగిన అనుభవాన్ని చెపితే ఫ్రెండ్సు ఎగతాళి చేస్తారని ఆమె భావించింది. అయితే ఆ రోడ్డు మీద ఇటువంటి అనుభవాలు జరగటం సర్వ సాధారణమని వాళ్ళు ఆమెతో చెప్పారు.

ఆ ప్రాంతంలో ప్రచారంలో ఉన్న ఒక కథ ప్రకారం, ఈ ఘోస్ట్ చర్యలు 1920 ప్రాంతంలో మొదలయ్యాయి. ఆ రోడ్డు మీద వెళుతున్న గుర్రాలు సడన్‌గా బెదిరిపోయి, తమ మీద ఉన్న రౌతులను కింద పడేసి పారిపొయ్యేవి. ఆ రోజుల్లో వేగంగా వెళ్ళే కార్లు లేవు. పెంపుడు జంతువులు వేగంగా పరుగెత్తి పోయి ప్రమాదానికి గురి అయ్యేవి. సైకిలు తొక్కే వాళ్ళకు హాండిల్స్ మీద పట్టు తప్పిపోయి రోడ్డు పక్కన ఉన్న లోయలోకి జారిపోయేవారు. ఈ సంఘటనలు ఇప్పటికీ జరుగుతూనే వున్నాయి.

